మనం
కడప | అన్నమయ్య

# పంటలలో సూక్ష్మ పోషకాలతో అధిక దిగుబడులు:ఎంఏఓ


ముద్దనూరు, ఫిబ్రవరి, 03, (మనం న్యూస్)
రైతులు సాగు చేసిన ప్రతి పంటపై వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సూక్ష్మ పోషకాలను అందిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మంగళవారం చింతకుంట, యామవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. పంటలకు కావాల్సిన నత్రజని ఎరువులతో పాటు భాస్వరం,పోటాష్ ఎరువులను తగిన మోతాదులో వాడుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు ఆధునిక పద్ధతులను ఉపయోగించి లాభసాటి వ్యవసాయం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం భూసార పరీక్షల అనంతరం,రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న జింక్ సల్ఫేట్ ను



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీమ ప్రాజెక్టుల ద్రోహి వైసీపీనే శ్రీకాంత్ రెడ్డి

### రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు




రాయచోటి, మనంన్యూస్: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నాశనం చేసిన వైసీపీ నాయకులు, నేడు మొసలి కన్నీరు కారుస్తూ దీక్షలు చేయడం హాస్యాస్పదమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ధ్వజమెత్తారు. మంగళవారం గాలివీడు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సమావేశ ముఖ్యాంశాలు:

వైసీపీ నిర్లక్ష్యం: గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, రైతులకు అందించే డ్రిప్ పరికరాలను కూడా నిలిపివేసి రైతుల వెన్ను విరిచారని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టు విషాదం: అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే, ఇప్పటివరకు దానిపై నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి, ప్రాజెక్టుల పేరుతో పోతిరెడ్డిపాడు వద్ద నిరసన తెలిపే నైతిక హక్కు లేదని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వ మార్క్: చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టిన 19 నెలల్లోనే 8,000 కోట్లు కేటాయించారని.. తుంగభద్ర గేటు సమస్యను కేవలం 5 రోజుల్లో పరిష్కరించి ప్రభుత్వ సమర్థతను చాటామన్నారు. జలదాతలు: 1983లో ఎన్టీఆర్ గారు గాలేరు-నగరి, కేసీ కెనాల్, వెలుగోడు వంటి ప్రాజెక్టులతో సీమను రత్నాలసీమగా మార్చడానికి పునాది వేశారని, వాటిని చంద్రబాబు గారు పూర్తి చేస్తున్నారని తెలిపారు. వృథాగా సముద్రంలోకి పోతున్న 2,000 టీఎంసీల గోదావరి జలాలను సీమకు మళ్లించి శాశ్వత నీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రసాద్ బాబు స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తే వైసీపీకి 11సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు.

# పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**పురపాలక చెత్త సేకరణకు మంజూరైన 6 ఆటోలను ప్రారంభించిన మంత్రి – పురపాలక అధికారులు పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి**

**రాయచోటిని ఆదర్శ పురపాలకగా తీర్చేందుకు అధికారులు కృషి చేయాలి**

**ప్రభుత్వ అందించే పథకాలను అధికారులు గడపగడపకు వెళ్ళి ప్రజలకు చేర్చాలి**






రాయచోటి ,మనంన్యూస్ ,ఫిబ్రవరి 3, అన్నమయ్య జిల్లా.
అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.రాయచోటి పురపాలకలో చెత్త సేకరణకు మంజూరైన ఆరు ఆటోలను పూజలు నిర్వహించి,జెండా ఊపి ప్రారంభించారు.పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూలనకు అధికారులు కృషి చేయాలన్నారు. రాయచోటిని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం జరుగుతుందని,ఆయన తెలిపారు రాష్ట్రంలోని రాయచోటిని ఆదర్శ పురపాలకగా తీర్చిదిద్దేందుకు అధికారులు కూటమి నాయకులు అంతా కలిసి కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రతి వార్డులో ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసి, అర్హులందరికీ అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రానున్న ఎన్నికలలోపు ప్రతి వార్డులో త్రాగునీరు,రహదారులు,విద్యుత్తు వంటి సమస్యలు 100% పరిష్కారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# వికసిత భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగింటి వెంకట సుబ్బారెడ్డి**



ప్రొద్దుటూరు ఫిబ్రవరి 4 మనం న్యూస్
భారతదేశ తాత్కాలిక ప్రయోజనాలకు కాకుండా దీర్ఘకాలంలో దేశ పురోగతికి తోడ్పాటు అందించే దిశగా ప్రపంచంలో భారత్ ను విశ్వ గురువుగా నిలబెట్టేందుకు వికసిద్భారత్2047 లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగింటి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బొల్లవరంలోని గోల్డెన్ పార్కులో నిర్వహించిన బిజెపి నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి పథంలో దేశాన్ని వేగంగా పరుగులు తీయించాలన్న సంకల్పంతో మోడీ సర్కార్ బృహత్తర ప్రణాళికతో రూపొందించిన బడ్జెట్ దీర్ఘకాలిక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు 2047 నాటికి భారత్ ను ప్రపంచంలో విశ్వరూపుగా నిలిపేందుకు ఇలాంటి బడ్జెట్ లు దోహదపడతాయన్నారు తయారీ రంగం విదేశీ సుంకాలు ఉత్పాదక పెంపు వంటి కీలక అంశాలపై ఎంతగానో ప్రభావం చూపుతాయని వివరించారు. అభివృద్ధి గా మారుతుంది అన్నారు అంతర్జాతీయ రంగం రక్షణ రంగం కేంద్ర హోం శాఖ త్రివిధ దళాలకు ప్రాధాన్యత రైతు యువత మహిళా బాలికల బలోపేతానికి పెద్దపీట వేశారన్నారు గ్రామాల్లో హై స్పీడ్ నెట్ ను అందుబాటు తెచ్చేందుకు అడుగులు పడ్డాయన్నారు ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తూ దేశంలో కేటాయించిన హెల్త్ హబ్ మన రాష్ట్రానికి అందించిన బహుమతి అని పేర్కొన్నారు ఎయిమ్స్ ఆరోగ్య కేంద్రం కూడా ఏపీకి ఎంతో ప్రయోజనంగా మారుతుందని వివరించారు క్యాన్సర్ నిర్మూలన కోసం విదేశాల నుంచి మందుల దిగుమతి సుంకాలను తీసేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మునిసిపల్ ఎన్నికలు అంకెల గారడి కాదని నీతికి నిజాయితీకి అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారన్నారు. టిడిపి జనసేన తో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో 41 వార్డులలో పోటీ చేసి విజయకేతం ఎగరవేస్తామని చెప్పారు. అందుకు తగ్గట్లుగా బిజెపి క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తుందని వివరించారు. ప్రజల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డుపై సిట్ వేసిన చార్జి షీటులో కల్తీ లేదని చెప్పలేదన్నారు. కానీ వైసీపీ నాయకులు కల్తీ జరగలేదని సిట్టు చార్జిషీట్లో పేర్కొంది అంటూ ఆలయాలలో ప్రసాదాల పంచుకోవడం సరికాదు అన్నారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు స్వామివారి లడ్డుపై ఇలాంటి ప్రచారాలు మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ గౌరీ శంకర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గురుకుమార్ రాజుపాలెం మండలాధ్యక్షుడు ముల్లా అస్మద్ ప్రొద్దుటూరు రూరల్ అధ్యక్షుడు గోపిరెడ్డి మురళీకృష్ణ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ నాయుడు బిజెపి నాయకులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ సంకల్పయాత్రకు సంఘీభావం తెలిపిన రాంప్రసాద్




సిద్ధవటం ఫిబ్రవరి 03(మనం న్యూస్) : కడప నియోజకవర్గం శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర బండ్ల గణేష్ సంకల్పయాత్రకు సంఘీభావం తెలిపిన అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి సీమ రాజా సీమ రాజా, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి రాంప్రసాద్, మండలం ఆర్గనైసింగ్ సెక్రెటరీ రవితేజ తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులపై కేసు నమోదు

ముద్దనూరు- ఫిబ్రవరి, 03 (మనం న్యూస్): మండల పరిధిలోని రాజుల గురువాయ పల్లె గ్రామానికి చెందిన ఓ వివాహితను భర్త అత్త,మామలు అదనపు వరకట్నం తీసుకురావాలని మానసికంగా, వేధిస్తున్నారని భాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు నంద్యాల జిల్లా, సంజామల మండలం,అంకమల్లే గ్రామానికి చెందిన రామ తులసి రెడ్డితో వివాహమైంది. వివాహం అయినప్పటి నుంచి అదనపు వరకట్నం తీసుకురావాలని వేధిస్తున్నాడంతో తగిన న్యాయం చేకూర్చాలని పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. బాధిత మహిళా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు .

## జగన్ పై అసత్య ప్రచారాలు మానుకోండి

**వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి**



సిద్ధవటం,జనవరి 3 (మనం న్యూస్) : తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని వైయస్సార్సీపి మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అన్నారు. మండలంలోని భాకరాపేట గ్రామంలోని తన నివాసంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పవిత్రమైన తిరుమల, తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగినట్లు టిడిపి నేతలు పూటకో మాట,రోజుకో మాట మాట్లాడుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాష్ట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టిడిపి అల్లరి మూకలు దాడి చేయడం సబబు కాదన్నారు. టిటిడి లడ్డుపై కల్తీ జరిగినట్లు తప్పుడు బ్యానర్లు కడుతూ ఉంటే మాజీ మంత్రి అంబటి అడ్డుకుంటే అతను ఇంటిపై దాడి చేయడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శాంతిభద్రతలు కరువయ్యాయన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే ఉనికి కోల్పోతారని వైసీపీ పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయించి బెదిరిస్తున్నారన్నారు.రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేసిన బాగోతంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలాంటి చర్యలు చేపట్టలేదని మహిళల పట్ల గౌరం ఇదేనా అంటూ తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో వైసిపి పార్టీ విజయ డంకా మోగిస్తుందన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం తథ్యమని తెలిపారు.


## బండ్ల గణేష్ సంకల్పయాత్రకు సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు ఆదినారాయణ



చిట్వేలి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి: సినీ నటుడు బండ్ల గణేష్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం చేపట్టిన మహా పాదయాత్ర ఆయన నివాసం హైదరాబాద్ నుండి తిరుమల వరకు పాదయాత్ర చేస్తుండగా మంగళవారం కడప వరకు చేరుకున్న సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి సంఘీభావం తెలిపిన చిట్వేలీ మండలం భాకరాపురం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో కొత్తూరు పెంచలయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వీధి దీపాలు వేయకుండానే వేసినట్లు బిల్లులు – సీపీఐ నాయకులు నిరసన**




పెనగలూరు ( జనవరి 03), మనం న్యూస్: పెనగలూరు మండలం సింగారెడ్డిపల్లి పంచాయతీ నిధులు తప్పుడు బిల్లులు చేసుకుని నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల పార్టీ కార్యదర్శి గానిగిపెంట ఆదినారాయణ డిమాండ్ చేసారు. మంగళవారం పెనగలూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీ గడ్డమీద హరిజనవాడలో వీధిలైట్లు వెలగక దాదాపు నాలుగు నెలల నుండి చీకటి పరిస్థితుల్లో ఉండగా ఎన్నోసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి వివరించినా పట్టించు కోలేదని చెప్పారు. వీధి దీపాలు వెలగక పోవడం వలన రాత్రి సమయం లో చీకటి గా ఉందని రోడ్లు పై విషపురుగులు కరుస్తాయోనని గ్రామ ప్రజలు అనుక్షణం భయ భ్రాంతులకు గురి అవుతున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మహేష్ మాత్రం సదరు దళిత గ్రామంలో వీధి లైట్లు వేసినట్లు లక్షలాది రూపాయలు బిల్లులు చేసుకున్నట్లు ఆరోపించారు. పంచాయతీ డబ్బులను దోచుకొని ప్రభుత్వాన్ని, గ్రామ ప్రజలను మోసం చేస్తూ దళితు గ్రామాన్ని పట్టించుకోకుండా కాంట్రాక్టర్ లకు తొత్తులుగా మారి ప్రజలను ఇబ్బంది పెడుతున్నటువంటి పంచాయతీ కార్యదర్శి మహేష్ పై అధికారులు విచారణ జరిపి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ సహాయ కార్యదర్శి ఈరి. నారాయణ, రేవూరి శంకరయ్య,నరసింహులు పాల్గొన్నారు.





# శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నూతన చైర్మన్, బోర్డుమెంబర్ల ప్రమాణ స్వీకారంలో మంత్రి

**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 3, అన్నమయ్య జిల్లా. మంగళవారం రోజు పట్టణంలో వెలిసిన వీరభద్ర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ బోర్డు మెంబర్లు ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ర్యాలీ తానా రోడ్డు,గాంధీ బజార్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు మరియు వ్యాపారస్తులు ప్రజలు... ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో చైర్మన్ మనోజ్ కుమార్ టిడిపి పట్టణాధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ భాష,మదన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులతో అన్నమయ్య జిల్లా ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి...

శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి


మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయపర్యవేక్షణ అధికారి రమణారెడ్డి, అర్చకులు







రాయచోటి ,మనం న్యూస్ ఫిబ్రవరి 3, అన్నమయ్య జిల్లా. మంగళవారం రోజు పట్టణంలోని సమిష్టి కృషితో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి తో పాటు ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. రాయచోటి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నూతన కార్యవర్గ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మనోజ్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలని వారు సూచించారు.. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఆలయం వీరభద్ర స్వామి దేవాలయం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలలోనే నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి ,దూపదీప నైవేద్యాలకు దేవాదాయ,టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈనెలలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతం చేసేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.రాబోవు రోజుల్లో వీరభద్ర స్వామి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నీ నూతన చైర్మన్ మనోజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఆలయ పర్యవేక్షణ అధికారి రమణారెడ్డి అర్చకులు ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు..





# కుష్టి వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమం



చిట్వేలి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మద్దిన చంద్రమోహన్ అధ్యక్షతన స్పర్శ అవేరేనెస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ సూపెర్వైజర్ ఇస్మాయిల్ బాషా ఈ స్పర్శ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టి వ్యాధి, మైకో బాక్టీరియా లేప్రే అనే బాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాది సోకినవారికి స్పర్శ లేని మచ్చలు కలిగి ఉంటారని అన్నారు. ఈ వ్యాదిని మొదటి దశలోనే గుర్తిస్తే 6 నెలల ట్రీట్మెంట్ తో నయం చేసుకొనవచ్చనీ అన్నారు. అదే వ్యాధిని తొందరగా గుర్తించకపోతే దానికి 12 నెలల ట్రీట్మెంట్ తీసుకోవాలన్నారు. ఆలా తీసుకున్న అప్పటికే వారికీ చేతులకు గాను, కాళ్లకు గాను, కంటికి గాను అంగవైకల్యం కలుగుతుందని. కావున మనం ఈకుష్టి వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి సరైన మందు లను వాడితే పూర్తిగా నిర్ములించవచ్చనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర మోహన్ స్థానిక పాఠశాల హెచ్ఎం నారాయణ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ బాషా, ఎం ఎల్ హెచ్పి హరిత, ఆశలు రేణుక స్థానిక గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీల విజేతలకు బహుమతులు అందజేత



సిద్దవటం ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )

సిద్దవటం మండలంలోని కాశిరెడ్డి నాయన ఉత్సవాల్లో బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీకి చెందిన ద్వారసాల గురివి రెడ్డి ఎడ్లు మొదటి బహుమతి రూ. 50 వేలను వైసిపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో మిట్టపల్లికు చెందిన మండల బీసీ నాయకుడు కాడే శివయ్య నాయుడు అందజేశారు. అలాగే కడప జిల్లా రూకవారిపల్లెకు చెందిన బొజ్జ విద్యా ఓబుల్ రెడ్డి ఎడ్లు రెండవ బహుమతి రూ. 30 వేలు, కమలాపురానికి చెందిన గుత్తి ఆదిల్ ఎడ్లు మూడవ బహుమతి రూ. 20 వేల రూపాయలు దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోలాటం ప్రదర్శన దాత ఆకురోపల్లి కి చెందిన ఎన్ఆర్ఐ ఓబులేసు యాదవ్ పెద్దపల్లి మండల యూత్ నాయకుడు కే.వై వెంకటసుబ్బయ్య నాయుడు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ జగదీశ్వర్ నాయుడు, సంగటి సుబ్బనాయుడు, యస్ దాస్, రాసాల కదిరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మనం న్యూస్ ఫిబ్రవరి 3 ,అన్నమయ్య జిల్లా.

మంగళవారం రోజు పట్టణంలో అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .అన్నమయ్య జిల్లా రాయచోటిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ కమిటీ నేతలు,కుల సంఘాలు,టిడిపి ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.ఎన్నో ఏళ్లుగా ప్రజా సంఘాలు విగ్రహం ఏర్పాటుకు చేస్తున్న ఉద్యమానికి నేటితో తెరదించామని ఆయన తెలిపారు. రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆయన అన్నారు. విగ్రహాల ఏర్పాటు విషయంలో రాజకీయం చేయడం తగదని వైకాపా నాయకుల ఉద్దేశించి ఆయన విమర్శించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఊరు వాడ అన్ని రోడ్లపై పెట్టినప్పుడు భారత దేశ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుల విగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. రాయచోటిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లు అన్ని వర్గాలకు సంతృప్తి ఇచ్చిందని,గతంలో ఏర్పాటు చేసి ఉంటే తనకు ఈ అవకాశం దొరికేది కాదని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ సంక్షేమానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

